# TELUGU

***(Maximum Marks : 100)***

***(Time allowed : Three hours)***

*(Candidates are allowed **additional 15 minutes** for **only** reading the paper.*

*They must NOT start writing during this time.)*

---

*Answer questions **1, 2 and 3** in Section **A** and **four** other questions*

*from Section **B** on at least **three** of the prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION A

### Language – 50 Marks

**Question 1**

Write a composition in Telugu of approximately **400** words on any **one** of the topics given below :—

ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు **400** మాటలతో వ్యాస రచన చేయుము :— [20]

(i) ‘‘నిదానమే ప్రధానము’’ ఈ వాక్యము ఆధారంగా నీ జీవితములో జరిగిన కొన్ని సంఘటనలను తెలియచేస్తూ దాని అవసరాన్ని తెలుపుతూ ఒక సుదీర్ఘ వ్యాసం వ్రాయుము.

(ii) సామాజిక చైతన్యం రావాలి అని ప్రతి ఒక్కరు అంటుంటారు. నీ దృష్టిలో సామాజిక చైతన్యం అంటే ఏమిటో తెలిపి దానిని సాధించడానికి చేపట్టాల్సిన అంశాలను వివరిస్తూ ఒక సందేశాత్మక వ్యాసం వ్రాయుము.

(iii) పాఠశాలలో చదువుచున్న రోజులలో, నీ అనుభవాలు, అనుభూతులు తెలుపుతూ, ఒక వ్యాస రచన చేయుము.

(iv) పచ్చదనం - పర్యావరణ దాని ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక వివరణాత్మక వ్యాసం వ్రాయుము.

---

(v) ఈ దిగువ వాటిలో ఏదైన ఒక దానిని గూర్చి సొంతంగా కథను వ్రాయుము :—

(i) ''పొదుపరి జీవనము'' దాని ఆవశ్యకత

(ii) ''తాను ఒకటి తలచ దైవమొకటి తలచినది''

**Question 2**

Read the following passage carefully and answer the questions that follow:—

ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలలో సమాధానములు వ్రాయుము :—

వీరేశలింగం యుగ పురుషుడా! అవునా! కాదా? ఎవరిని యుగపురుషుడనాలి? యుగపురుషుని లక్షణాలేమిటి? వీరేశలింగం సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసిన మాట నిజమే. అయితే మానవ ప్రకృతిని ఏ మాత్రం అర్థం చేసుకొన్నాడు? ఎంత వరకు శాసించ గలిగాడు?

ఆయన మహాపురుషుడు. ఏ మాత్రం సందేహం లేదు చెప్పిన దానిని చేసి చూపాడు. ఆత్మ వంచన చేసుకోలేదు ఏ నాడూ. తన లోపాలు కూడా వెల్లడించుకొన్నాడు. తన బలహీనతలను గూర్చి ప్రస్తావించాడు. తాను దేనినైతే విశ్వసించాడో దాని కోసమే త్రికరణ శుద్ధిగా పాటుపడ్డాడు. స్వార్థమన్న దానిని దగ్గరకు చేరనివ్వలేదు. ధన విషకారిగా, కీర్తి ప్రతిష్ఠలకు సంబంధించి, స్వార్థాన్ని ఎప్పుడూ దూరంగానే ఉంచాడు. సన్నిహిత మిత్రులే అయినా వాళ్ళ లోపాలు వెల్లడి చేయడానికి ఏ సందర్భంలోనూ సంకోచించలేదు. నమ్మకాల విషయంలో ఏ నాడూ ఎవ్వరితోను రాజీపడలేదు. ఉపేక్షించలేదు. సంఘానికి చెరుపు చేసే క్షమించలేక పోయినాడు.

నూరేళ్ళనాటి సాంఘిక పరిస్థితులను బాగా అర్థం చేసుకొంటే కాని విరేశలింగ సాధించినది ఏమిటో అర్థం కాదు. ఆయన సుమారు నలభై వితంతు వివాహాలు నిర్వహించడం కాదు ఆయన గొప్పదనం నూటికి మించి గ్రంధాలు వ్రాయడం కాదు. ఆ గ్రంధాలన్నీ శాశ్వితంగా నిలిచి పోయేవి కావు. ఉజ్వలమైన కళారూపాలు కావు. నూరేళ్ళకే ఆ గ్రంధాలు పాతబడి పోయినవి. ఆ పరిస్థితులెన్నో మారిపోయినవి. అగ్గిపెట్టెలు వాడుకలోకి రాక ముందు నిప్పు ఎట్లారాజేసుకొనేవారో తెలుసుకొంటే ఆశ్చర్యమనిపించక మానదు.

అట్లానే నూరేళ్ళ కిందట పూటకూళ్ళమ్మ దండెం మీద తడి బట్టలు ఆరవేసి, పూట కూటి భోజనానికి వచ్చే వాళ్ళకు అందించటం, ఏ చిలకమర్తి నవలలోనే చదివితే,

ఆపుకున్నా ఆగని నవ్వొస్తుంది. మూడేళ్ళకే, నాలుగేళ్ళకే ఆడపిల్లలు పెళ్ళి చేయడం, వ్యక్తురాండ్రు కాకుండానే పెళ్ళి చేయాలని సంప్రదాయ కుటుంబీకులు పెంపర్లాడడం అవన్నీ ఏ నాడో గడిచి పోయిన గాథలైనాయి. వీరేశలింగం పుస్తకాల్లో వ్రాసిన విషయాలు కూడా ఈ రోజు మనకు విచిత్రంగానే కనిపిస్తాయి. నమ్మశక్యం కానట్టుగానూ ఉంటాయి, ఆ విషయాలే ఆయన వ్రాసాడు.

అదీకాక వీరేశలింగం గొప్ప బోధకుడే కాని, ప్రతిభాశాలియైన కళాకారుడు కాదు. ఆయన అనువాదాలు ఒక్కొక్క చోట చేయి తిరగని ప్రాథమికుడి రచనల్లానే ఉంటాయి. ఔత్సాహికుడి ప్రథమ ప్రయత్నాలవలెనూ ఉంటాయి. ఆయన వ్రాసిన మౌలిక రచనలట్లా ఉండవు. వాటిలో కూడా సంఘ సంస్కరణను గూర్చిన ప్రస్తావన వచ్చిందా, ఆయనకు పూనకం లాంటిది వస్తుంది. సమయం, సందర్భం, ప్రాత్రల వయస్సు, ఔచిత్యం అన్నీ మరచి పోతాడు.

కొన్ని నవలలు ముడి సరుకే అనిపిస్తుంది. ఇప్పటి దృష్టితో చూస్తే, ఆయన కవుల చరిత్ర గొప్ప కృషి శాకుంతలం వంటి అనువాదాలు ప్రతిభావంతంగా నిర్వహించాడు. ఉపన్యాసాల, వ్యాసాల శైలి యీనాటీ శైలి ముందు బాగా వెనకబడినదిగానే కనిపిస్తుంది. ఇక విగ్రహం, సంధి విషయం ఏనాడో విస్మృతమైనట్లుగానే లెక్క.

రాజశేఖర చరిత్ర లాంటి నవలలు ఎవరైన తిరిగి వ్రాస్తే బాగు. అయిన నవ్యాంధ్ర వ్యాకరణం ఆసాంతం రచించి ఉంటే ఎట్లా ఉండేదో! మరి గ్రంథకర్తగా కాక, వీరేశలింగం గొప్పదనము ఎటువంటిది? ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది. కోటికొక్కరైనా ఉంటారో ఉండరో, అటువంటి మూర్తిమంతం ఉన్న వాళ్ళు.

వీరేశలింగం సమకాలికులలో ఆయన కన్నా గొప్ప పండితులున్నారు, కవులున్నారు. సాహిత్య మర్మం తెలిసిన రచయితలున్నారు. పరవస్తు వేంకట రంగాచార్యులు, కొక్కొండ వేంకటరత్నం, వేదం వేంకట రాయ శాస్త్రి, శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి, ధర్మవరం కృష్ణయ్య మొదలైన వాళ్ళంతా ఎన్నదగ్గవాళ్ళే. అటు తరువాత బయల్దేరిన తిరుపతి వేంకటకవులు కవిత్వంలోనూ, పాండిత్యంలోనూ గొప్పవారే. అయితే విరేశలింగం ఘనత ఎటువంటిది? గాంధీజీ ఘనత వంటిది.

గాంధీజీ సమకాలికులలో మాత్రం మహామహులెందరు లేరు. అనర్గళంగా వాక్ప్రవాహాలు పారించగల ఉపన్యాసధీరులు లేరా? ఆధ్యాత్మక సంపన్నులున్నారు కదా! అతిశయించిన పాండిత్యం ఉన్న వాళ్ళు ఘన విద్వాంసులున్నారు. త్యాగశీలురున్నారు. ధనవంతుల

సంగతి చెప్పవలసిన పని లేదు. మరి గాంధీ మహాత్ముడెట్లా అయినాడు? ఆయన ఉరుములు ఉరిమినట్లుగా, మెరుపులు మెరిసినట్లుగా ఉపన్యాసించ గల నేర్పరి కాదే? మహా రచయిత అని చెప్పడానికి ఆయన గ్రంథాలెన్ని వ్రాసాడు. అయినా ఆసేతు శీతాచలం ఆయన మాట వ్యాపించింది. ఆయన వాక్కుకు ఎక్కడా లేని బలమి వచ్చింది. అందరూ తలదాల్చారు. అనుసరించారు. ఆయనను ఆరాధించారు. అవతార పురుషుడన్నంత వరకూ కొనసాగింది ఆరాధన. ఎందువల్ల ఆయన ఇంతటి మహాత్ముడైనాడు? క్రీస్తు కన్నా గొప్ప విషయాలు బోధించాడా? బుద్ధుని కన్నా పరమార్థం విప్పి చెప్పాడా? గాంధీగారు బోధించిన సిద్ధాంతాలు, ఆచరణ సాధ్యాలా అని కూడా నేడు అనేకులకు అనుమానాలు రావచ్చు. అయినా గాంధీజీ నాడు భారతదేశాన్ని అంతటినీ ప్రభావితం చేసాడు. దీనికి ఒక్కటే కారణం, ''త్రికరణ శుద్ధి'' ఆయన స్వార్థ రహితుడు, దేనినైతే నమ్మాడో, చెప్పాడో దానినే అనుసరించి చూపాడు. గొప్ప ఆత్మబలం ఉన్నవాడు. అందుకనే కారాగాలు, ప్రభుత్వ శాసనాలు అయన్ను ఏమీ చేయలేక పోయినవి.

గొప్ప త్యాగి గాంధీజీ, వీరేశలింగంలో కూడా ఇటువంటి త్యాగ గుణమే ఆయన్ను ఘనుడిని చేసింది. ఆయన స్వార్థ రాహిత్యమే ఆయన్ను గొప్పవాణ్ణి చేసింది. ఆయన పట్టుదల, మానవత్వం పైన ప్రగాఢమైన నమ్మకము వీరేశలింగాన్ని మహాపురుషుణ్ణి చేసాయి. ఆయన ధైర్యానికి అవధులు లేదు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ వెరపెరుగని వీరుడాయన. తనకు కించిత్తైనా ప్రయోజనం లేకపోగా, పైగా అష్ట-కష్టాలూ అనుభవించ వలసి వచ్చినా, సామాజిక దురన్యాయాలను ఎదిరించడం, వాటికి ప్రతిక్రియ పుట్టే వరకూ పట్టుదలతో పోరాడడం మహా పురుషు లక్షణమైతే వీరేశలింగం మహా పురుషుడు, యుగ పురుష లక్షణమైతే యుగ పురుషుడు.

ప్రశ్నలు **(Questions):–**

(i) కందుకూరి వీరేశలింగం పంతులు గారి వ్యక్తిత్వం ఎలాంటిది? [4]

(ii) వీరేశలింగం గారి సమ కాలికుల పేర్లను తెలుపుము. [4]

(iii) ఏనాడో గడచినపోయిన గాథలేవి? [4]

(iv) గాంధీజీ మహాత్ముడెలా అయ్యాడు? [4]

(v) వీరేశలింగం గారిని ''యుగపురుషుడని'' ఎలా చెప్పగలవు? [4]

**Question 3**

(a) Use the following idioms in sentences of your own :— [6]

ఈ క్రింది జాతీయాలలో నీ సొంత వాక్యములలో ఉపయోగింపుము : —

(i) గోరుచుట్టుపై రోకటి పోటు లాగా

(ii) చెవిటి వాడి చెవిలో శంఖం ఊదినట్లు

(iii) దున్నపోతు మీద వర్షం పడ్డట్లు

(iv) ఇల్లు పీకి పందిరి వేయటం.

(b) Correct the following :— [4]

ఈ క్రింది వాక్యములను సరిచేసి వ్రాయుము :—

(i) నేల మీద ఆకు వేసి వడ్డించినట్లు

(ii) ముఖములోని మర్మము మనసు వెల్లడించును

(iii) కాకులు పలు లోకులు

(iv) కోతిని చెయాబోతే అయ్యవారు అయ్యినట్లు.

## SECTION B

### Literature – 50 Marks

*Answer any **four** questions on at least **three** of the prescribed text books.*

నీవు చదివిన ఏదేని **3** పుస్తకాలలో కనీసము ఒక్కొక్క పుస్తకము నుండి ఒక్కో ప్రశ్నను తప్పనిసరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

### PADYA MANDARAM

### పద్య మందారం

**Question 4**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

తెలియని మనుజుని సుఖముగఁ
దెలుపం దము సుఖతరముగ తెలుపగ వచ్చున్
తెలిపిన వానిం దెలిసియుఁ
దెలియని నరుఁదెల్ప బ్రహ్మదేవుని వశమే.

(i) పై పద్యము ఏ గ్రంథములోనిది? కవి ఎవరు? అతని ఇతర రచనలు వివరించి ఈ పద్యం ఉద్దేశ్యం వివరించుము.

(ii) పై పద్యము తాత్పర్యము వ్రాసి, దాని అర్థమును విశదీకరించుము.

(iii) విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.

**Question 5**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

వరమున, బుట్టితిన్ భరతవంశముఁ జొచ్చితి నందుఁ బాండు భూ
వరునకుఁ గోడలైతి జన వంద్యుల బొందితి నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితి సహజన్ముల ప్రాపు గాంచితి
సరసి జనాభ యిన్నిటఁ బ్రశస్తికి నెక్కిన దాన నెంతయున్.

(i) పై పద్యము తాత్పర్యమును సందర్భసహితముగా వ్రాయుము.

(ii) ద్రౌపది తన బాధను వ్యక్తీకరించిన విధానమును వివరించుము.

(iii) కవి పేరు తెలిపి, గ్రంథములో అతడు వ్రాసిన భాగము తెలిపి, పాఠ్యభాగ సందర్భం తెలుపుము.

**Question 6**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

శ్రీ పర్వతుడు వన్నెలై పోయి విలపించె
నాగార్జుని బోధ నాసుధాధుని లోన
శ్రీ పర్వతుడు వెన్నెలైయై పోయి వికసించె
నాగార్జుని మేథలో గట్లు తెగిపారు విజ్ఞానమై పొంగె.

(i) పై పద్య రచయిత వివరములు వ్రాయుము.

(ii) నాగార్జున సాగరు గొప్పదనాన్ని కవి ఏ రకంగా వర్ణించాడు?

(iii) కృష్ణా నదిని వర్ణించిన తీరును విశదీకరించుము.

## GADYA MANDARAM

## గద్య మందారం

**Question 7**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

"శిష్యుడా! నీ సందేహాలకు సమాధానాలు చెప్పగలిగే మహానుభావుడు నాక్కొక్కడే కనిపిస్తున్నాడు. ఇక్కడి మూడు ఆమడల దూరంలో జన్నాలపల్లె అనే అగ్రహారం ఒకటుంది. ఆ అగ్రహారంలో చతుర్వేది అనే సద్బ్రాహ్మణుడున్నాడు."

(i) పై వాక్యాలు ఏ పాఠంలోనివి? రచించిన కవి, కాలము, అతని రచనా ప్రత్యేకతలు వివరించుము.

(ii) పై వాక్యాల సందర్భము వ్రాసి దాని ద్వారా నేర్చుకోతగ్గ నీతి వివరించుము.

(iii) నిగమశర్మ వ్యక్తిత్వం చర్చిస్తూ, అతడు పిపీలకమునకు ఏ రకమైన సహాయాన్ని, ఏ విధంగా అందచేసాడో తెలియచేయుము.

**Question 8**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

"వాళ్ళు తెల్లారగట్టే వెళ్ళారు. సాయంకాలమో, రాత్రి పడుతుంటేనో రావాలి మూడు నాలుగంటలకు యేదో పని ఉండి వీధిలోకి వచ్చా, వీధరుగు పక్కన బిక్కమొహం వేసుకొని, యేడిచి యేడిచి వాచిన యెర్ర కళ్ళూ వాడూ నాన్నిగాడు వొదిగి నిలబడి ఉన్నాడు."

(i) పై వాక్యములు వ్రాసిన కవి వివరములు వ్రాయుము.

(ii) తీర్థంలో అవ్వ తప్పిపోయిన ఉదంతం వివరించుము.

(iii) అవ్వ వ్యక్తిత్వం విశదీకరించుము.

**Question 9**

Read the extract given below and answer the questions that follow :— [12½]

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :—

"ఈ ప్రకారముగా ధనికుని మిత్రుడు. పరిపరి విధముల అతనికి హితబోధ గావించెను. కాని చెవిటివానికి శంఖము వినపించనట్లు కరుడు కట్టిన అజ్ఞానములో నిండి ఉన్న అతని హృదయమును ఆ బోధలు ఒకింతైనను ప్రభావిత మొనర్ప జాలకుండెను."

(i) పై వాక్యములు ఎవరి గురించి చర్చింపబడ్డాయి? అతని మిత్రుడు ఏ హితబోధ చేసెను?

(ii) వార్ధక్యంలో అతడికి దాపురించిన కష్టములు ఏవి?

(iii) చుట్టములు, కుమారులు అతని చేత చేయించ వలసిన పనులు ఏ రకముగా చేయింప ప్రయత్నించిరి?

## వారసత్వం (నవల)

**Question 10**

"వారసత్వం" అను శీర్షిక దీనికి ఏ విధంగా తగి ఉన్నదో సోదాహరణంగా వివరింపుము. [12½]

**Question 11**

"సుదర్శనం" పాత చిత్రణ, పై నవల ఆధారంగా విశదీకరింపుము. [12½]

**Question 12**

సరస్వతి, భాను - పాత్రలను చిత్రీకరింపుము. [12½]

## ధర్మ విజయము (నాటకము)

**Question 13**

ద్రౌపది పాత్ర చిత్రణను కన్నులకు కట్టినట్లుగా వర్ణింపుము. [12½]

**Question 14**

సుయోధనుని పాత్ర గుణశీలములను మీ నాటకమాధారముగా విశదీకరింపుము. [12½]

**Question 15**

"ధర్మ విజయం" అను నాటకం యొక్క నామౌచిత్యమును వివరింపుము. [12½]